ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!



# మెట్రో భవనంలో వైద్య శిబిరం

## ప్రారంభించిన హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణ ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల సందర్భంగా హైదరాబాద్ మెట్రో రైల్ ఆధ్వర్యంలో మంగళవారం బేగంపేట్‌లోని మెట్రో రైల్ భవన్‌లో వైద్యశిబిరం నిర్వహించారు. హెచ్ఎంఆర్ఎల్, హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్.రెడ్డి ఈశిబిరాన్ని ప్రారంభించారు. కిమ్స్-సన్‌షైన్ హాస్పిటల్ బేగంపేట్ వైద్యబృందం సహకారంతో దీనిని నిర్వహించారు. మెట్రో రైల్ సంస్థ అధికారులు, సిబ్బంది ఈ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. దంత పరీక్షలు, కంటి పరీక్షలు, సాధారణ వైద్య పరీక్షలను కిమ్స్- సన్‌షైన్ హాస్పిటల్స్ వైద్యులు నిర్వహించారు. హెచ్ఎంఆర్ఎల్ సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.